# బెల్లం ముక్క

గీతాంజలి అందమైన అమ్మాయి అనేది మొదట చెప్పుకోవలసిన మాట. ఆమె
వారి బిడ్డ. కాలేజీలో చదువుతోందనేది అందరికీ తెలిసిన మాట.

గీతాంజలి తనకు తోచింది చేయడమే తప్ప చుట్టూ ఉన్నవారిని పట్టించుకోదు.
ుఖ్యంగా ఆమెకు మగవాళ్ళంటే భయం లేదు.

అలాంటి గీతాంజలినో శంకరం ప్రేమించి ప్రేమలేఖ రాశాడు.

గీతాంజలి అతన్ని స్వయంగా కలుసుకుని అతడి ముఖం ముందే ఆ లేఖ
ేపేసి..''ఆఫ్టరాల్ ఓ శంకరాన్ని నేను ప్రేమిస్తాననుకోకు'' అని చెప్పింది.

''ఆఫ్టరాల్ శంకరమంటే?'' అనడిగాడు శంకరం.

''నీకు డబ్బు లేదు. అందం లేదు. పర్సనాలిటీ లేదు. నా వైపు కన్నెత్తి చూసే అర్హత
డా లేదు'' అంటూ కచ్చితంగా చెప్పేసింది గీతాంజలి.

''కానీ నేను మగాణ్ని'' అన్నాడు శంకరం మొండిగా.

''చూశావా..మగాడినని నువ్వే చెప్పుకోవలసి వచ్చింది. అందుకే ఆఫ్టరాల్ శంకరమన్నాను
ు'' అంటూ అక్కణ్నించీ వెళ్ళిపోయింది గీతాంజలి.

కానీ శంకరం ఆమెని వదిలిపెట్టలేదు. ఇంకో ప్రేమ లేఖ రాశాడు.

మళ్ళీ గీతాంజలి అతణ్ణి కలుసుకుని కళ్ళ ముందే ఆ లేఖా చింపేసి ''నీ మీద నా
ిప్రాయం మారలేదని గ్రహించావనుకుంటాను'' అంది.

''నీ మీద నా ప్రెమలాగేనన్నమాట!'' అన్నాడు శంకరం.

''అసలు ప్రేమించి ఏం చేద్దామని?'' అనడిగింది గీతాంజలి.

''ప్రేమించి ఏం చేస్తారు? పెళ్ళి చేసుకుంటారు!'' అన్నాడు శంకరం.

''చూశావా..నీలో కొత్త ఆలోచన లేమీ లేవు. అందరిలాగే చేయాలనుకుంటావు.
ందుకే నిన్ను ఆఫ్టరాల్ శంకరమన్నాను'' అంది గీతాంజలి అక్కణ్నించి వెళ్లిపోతూ.

ఈ సారి గీతాంజలికి శంకరం నుంచే కాక మరి నలుగుర్నించి ప్రేమలేఖలు
ందాయి.

గీతాంజలి కలవరపడలేదు. నలుగుర్నీ ఓపికగా కలుసుకుంది. ఉత్తరాలు చింపేసి
ఖలు రాయడానికి కారణమేమిటని అడిగింది.

''ఉత్తరం రాసిన వాళ్ళను నువ్వు పనిగట్టుకు వచ్చి స్వయంగా కలుసుకుంటున్నావు.

అంతకంటే మాకు కావాల్సిందేముంది?" అన్నారు వాళ్ళు.

"ఎవరు చెప్పారీ సంగతి!"

"వాడే! ఆ ఆఫ్టరాల్ శంకరం" అని సమాధానమొచ్చిందామెకు.

గీతాంజలికి కోపం వచ్చింది. వ్యవహారం శృతిమించుతోందనిపించిందామెకు. ఆమె మళ్ళీ మరోసారి శంకరాన్ని కలుసుకుని జరిగింది చెప్పి సంజాయిషీ అడిగింది.

"నేను నా అనుభవం చెప్పాను. తప్పితే వాళ్ళనుత్తరం రాయమని చెప్పలేదు" అన్నాడు శంకరం.

"అది నిజమే కానీ నన్ను ప్రేమిస్తున్నానంటున్నావు కదా! వాళ్ళంతా నాకు ఉత్తరాలు రాస్తే నీ కవమానంగా లేదూ?" అనడిగిందామె.

"అది నలుగురూ ఆలోచించే పద్ధతి. నీ సలహా మీద అలా ఆలోచించడం మానేశాను"అన్నాడు శంకరం.

"ఏమన్నావ్?" అంది గీతాంజలి.

"ఆఫ్టరాల్ శంకరాన్ని నేనేమంటాను?" అని వెళ్ళిపోయాడు శంకరం.

గీతాంజలికి కోపం పెరిగింది. స్నేహితురాలు శారదతో విషయం చెప్పుకుంది.

"ఇది పురుష ప్రపంచం. వాళ్ళతో దెబ్బలాడి నిగ్రహించలేం! ఆఫ్టరాల్ ఆడవాళ్ళం" అంది శారద.

"అంతేనా?" అంది గీతాంజలి నిరుత్సాహంగా.

"అవునే! ఇంకాస్త గొడవపెట్టుకుంటే నీ పేరు ఎవడితోనో కలిపి గోడలమీద కూడా ఎక్కించేస్తారు. అప్పుడు జీవితమంతా దుర్భరమవుతుంది."

"అయితే వాళ్ళ ఆగడాలలా సాగవలసిందేనా?" అంది గీతాంజలి.

"ఉపాయముంది" అంది శారద.

"ఏమిటది?" ఆత్రుతగా అడిగింది గీతాంజలి.

"ఆడది మగాడిలాకాక ఆడదానిలాగే మగాణ్ణి వశపరుచుకోగలదు."

ఈ వాక్యం అర్థంకావడానికి గీతాంజలికి కాసేపు పట్టింది.

"చూడు! తేనెటీగల్లో రాణీ ఈగను పట్టినట్లు మగాళ్ళలో ఓ రౌడీ కుర్రాణ్ణి పట్టాలి. వాణ్ణి క్రీగంటి చూపుతో బానిసను చేసుకోవాలి. అప్పుడు వాడే మనకు శ్రీరామరక్ష అవుతాడు" అంది శారద.

"అలాంటివాళ్ళెవరున్నారు?"

"శంకరం వారిలో ప్రథముడు" అంది శారద.

"నేను ఆఫ్టరాల్‌గా తీసిపారేసిన ఆ శంకరమా?" నీరసంగా అంది గీతాంజలి. కానీ ఆమెకు తప్పలేదు.

ఆమె శంకరం వంక క్రీగంటి చూపు విసిరింది. అతను అయిసై పోయాడు.

"నువ్వు మంచివాడివే" అంది గీతాంజలి.

"నీ కోసం ఏం చేయమన్నా చేస్తాను" అన్నాడు శంకరం.

గీతాంజలి వేషధారణ మారింది.

ఆమె జాకెట్ వేసుకున్నా బ్రాలా ఉంటోంది. దుస్తులు వేసుకున్నా లేనట్లే ఉంటోంది. అసలే చక్కని అంగసౌష్టవం గీతాంజలిది. దుస్తులు వేసుకున్నా ఆమె బాగానే ఉంటుంది. అలాంటిది ఆమె రోజుకో కొత్త రకం డ్రస్సు - డెడ్లీ అనిపించే స్టాండర్డు డ్రస్సు వేసుకునేది.

గీతాంజలిని చూడడం మిస్సయిపోతామేమోనని మగ కుర్రాళ్ళెవరూ కాలేజీ మానేవారు కాదు. ఆ విధంగా కాలేజీ అటెండెన్సు కూడా ఇంప్రూవయింది.

ఒక్కడి మీద పగతో గీతాంజలి ఎందరో మగాళ్ళని వెర్రెక్కిస్తోంది. వాళ్ళంతా తనవైపు చూసే వెర్రి చూపులు, తన క్రీగంటి చూపుల కోసం పడే బాధ ఆమె గర్వాన్ని పెంచాయి. అహానికి శాంతి కలిగించాయి.

గీతాంజలి శంకరాన్ని ఆకట్టుకుని ఉంచుకుంది. అతన్ని అప్పుడప్పుడు అక్కడక్కడ కలుసుకుంటూండేది.

ఓ రోజు అలాగే అతణ్ణి బీచి దగ్గర కలుసుకుంది.

"ఈ రోజు నిన్ను ముద్దుపెట్టుకోవాలనిపిస్తోంది" అన్నాడు శంకరం.

"బిహేవ్ యువర్‌సెల్ఫ్" అంది గీతాంజలి.

"నేను అనుమతి అడగలేదు. మర్యాదకు చెప్పాను" అంటూ శంకరం ఆమెకు దగ్గరయ్యాడు.

గీతాంజలి చట్టుక్కున లేచి నిలబడింది. శంకరమూ లేచాడు.

ఆమె వడివడిగా అడుగులు వేయసాగింది.

"దారిలోఎక్కడోఅక్కడ అవకాశం రాకపోదు" అన్నాడు శంకరం.

గీతాంజలి గుండె గుభేలుమంది.

అవును. తను నడుస్తూ వెళ్లిందంటే.. దారిలో..

నడక దారి మంచిది కాదు. అట్టే జనముండరు.

మగాడు...వీణ్ణి తగలెయ్య.. వీడికెన్ని అవకాశాలు!

గీతాంజలి రోడ్డు మీదకు వచ్చేసరికి అదృష్టవశాత్తూ ఓ రిక్షా కనబడింది. అందులో ఎక్కి కూర్చుని "పోనీ" అంది.

"ఎక్కడికమ్మా?" అన్నాడు రిక్షావాడు.

గీతాంజలి వెనక్కు చూసింది. శంకరం సైకిలెక్కుతున్నాడు. అతను తన్ను ఫాలో వుతాడని ఆమె గ్రహించగలిగింది.

అప్పుడామెకు గుర్తొచ్చింది..ఈవ్ టీజర్స్‌కీ పోలీసులు బాగా బుద్ధి చెబుతున్నారు. నున్నగా గుండు గొరిగించి ఊరేగిస్తున్నారు కూడా.

"పోలీస్‌స్టేషన్‌కి పోనీ..." అందామె.

రిక్షా కొంత దూరం నడిచాక పోలీస్ యూనిఫాంలో పోతున్న వ్యక్తి ఆమెకు ఎదురయ్యాడు. చప్పట్లు కొట్టిందామె. ఆ వ్యక్తి ఆగాడు.

శంకరం గురించి చెప్పింది గీతాంజలి.

''అలాగా'' అంటూ పోలీసు వెనక్కు చూశాడు. అప్పుడే శంకరం సైకిలు దారి మళ్ళింది.

''స్టేషన్‌కి వచ్చి రిపోర్టివ్వండి. వాడెవరో తెలిస్తే అడ్రసు కూడా ఇవ్వండి'' అన్నాడు పోలీసు.

అప్పుడు గీతాంజలి పోలీసు వంక చూసింది. అతను స్టేషనుకు రమ్మంటున్నాడు.

ఆమెకు హఠాత్తుగా ఏవేవో కథలు గుర్తుకొచ్చాయి. అతని చూపులు శంకరం చూపులకంటే తీవ్రంగా ఉన్నాయనిపించింది.

''సరే. మీరేదో పనిమీద వెడుతున్నట్లున్నారు...'' అంది గీతాంజలి. అతణ్ణి వదుల్చుకుని రిక్షా అతనితో, ''పోలీస్ స్టేషన్‌కు వద్దు. ఈ సందు లోంచి పోనీ'' అంది.

దారిలో ఆమె అక్క ఇల్లు ఉంది.

రిక్షా సందు తిరగగానే శంకరం సైకిల్ కనబడింది. గీతాంజలికి కలిగిన భయమింతా అంతా కాదు.

ఆమె తిన్నగా అక్క ఇల్లు చేరుకుంది.

''రా గీతా...రా'' అంటూ ఆహ్వానించాడు బావ.

''అక్క ఏది...'' అనడిగిందామె.

''మీ ఇంటికే వెళ్ళింది'' అన్నాడు బావ.

మర్యాదకు కాసేపు అక్కడ కూర్చుంది గీతాంజలి.

బావ ఆమె అందాన్ని పొగడనారంభించాడు.

గీతాంజలి అతడివైపు భయంగా చూసింది. అతడి చూపులు కొత్తరకంగా ఉన్నాయి. శంకరం బీచి దగ్గర అలాగే చూశాడు. అక్కడ ఒంటరిగా ఎక్కువసేపుండడం మంచిది కాదనిపించింది.

''మరి నేను వెడతాను. అక్కుందేమోనని వచ్చాను'' అంటూ లేచింది గీతాంజలి.

గీతాంజలి బావ ముఖంలో నిరుత్సాహం కనబడింది. కానీ అతను మారు మాట్లాడకుండా అంగీకరించాడు.

అక్కణ్ణించి గీతాంజలి వీధిలోకి వచ్చింది. నాలుగడుగులు వేసి సందు తిరిగింది.

''హాయ్!''

అది శంకరం సైకిలు. గీతాంజలి తడబడింది. అయినా పరుగెత్తింది.

శంకరం సైకిల్‌కు స్టాండు వేసి రోడ్డు పక్కన పరుగెడుతూ ఆమెను సమీపించి, ''నేనేమీ చేయను. జస్ట్ వన్ కిస్...''అన్నాడు.

గీతాంజలి ఆగిపోయి ''ఓకే'' అంది.

శంకరం ఉత్సాహంగా తనూ ఆగాడు.

ఆమె ఆయాసపడుతోంది. ఆయాసంతో గుండెలెగిరి పడుతున్నాయి. శంకరం ఆయాసపడుతూ కూడా ఆమె అందాన్ని తనివితీరా చూస్తున్నాడు.

వీధిలో కనుచీకటి.. నిర్మానుష్యం.

''రెడీయా?'' అన్నాడు శంకరం.

గీతాంజలి అతణ్ణి ఆపాదమస్తకమూ పరిశీలించింది. ఒక్క తోపు తోసింది. లేచే లోగా పరుగెత్తింది.

శంకరం లేచి పరుగెత్తడానికి ఒక్క క్షణం పట్టింది. ఆ క్షణంలో ఆమె కనపడ్డ ఇంటి తలుపు తోసుకుని లోపలకు వెళ్ళిపోయింది.

శంకరం తనూ ఆ ఇంటిని సమీపించి కంగారు పడ్డాడు. అది కాలేజి ప్రిన్సిపాల్ ఇల్లు!

అతను వెనక్కు తిరిగి ఒక్క పరుగున సైకిల్‌ని చేరి క్షణంలో వీధిలోంచి అదృశ్యమయ్యాడు.

''ఎవరూ?'' అంటూ ముందు గదిలో కూర్చున్న ప్రిన్సిపాల్‌గారు తలెత్తాడు.

గీతాంజలికృలిగిన సంతోషమింతా అంతా కాదు. ''నేను...మీ కాలేజీ స్టూడెంట్ నండీ..'' అంది.

''ఏమిటమ్మా ఇలా వచ్చావ్?'' అన్నాడు ప్రిన్సిపాల్.

''మన కాలేజీలో చదువుతున్న ఓ స్టూడెంట్ నా వెంటపడ్డాడండి. మీకు ఫిర్యాదు చేద్దామని వచ్చానండి'' అంది గీతాంజలి.

ప్రిన్సిపాల్ గీతాంజలిని ఎగాదిగా చూసి..''రేపు కాలేజీలో చేద్దువుగానిలే'' అన్నాడు.

''కానీ వాడింకా రోడ్డు మీదనే ఉన్నాడండీ'' అంది గీతాంజలి.

''ఉంటే ఉన్నాడు. నేను కాలేజీలో జరిగే విషయాలకేగానీ బైట జరిగేవాటికి బాధ్యుణ్ణి కాను....'' అన్నాడాయన.

''కానీ మేమిద్దరం మీ స్టూడెంట్స్‌మే'' అంది గీతాంజలి ఉక్రోషంగా.

''చూడమ్మా! మా వాళ్ళంతా సినిమాకు పోయారు. ఇంట్లో నేనొక్కణ్ణే ఉన్నాను'' అన్నాడు ప్రిన్సిపాల్.

''అయితే ఫిర్యాదు వినడానికేం?'' అంది గీతాంజలి.

''చిన్న కథ చెబుతాను వింటావా?'' అని ఆమె అంగీకారం కోసం ఆగకుండానే ప్రిన్సిపాలుగారు ప్రారంభించాడు...

''బెల్లం ముక్క తనను అంతా తినేస్తున్నారని బ్రహ్మదేవుడి దగ్గరకు ఫిర్యాదు చేయడానికి వెళ్ళిందట. అప్పుడా దేవుడు, 'అమ్మా.. ముందు నువ్వు కాస్త దూరంగా ఉండు. లేకపోతే నేనే నిన్ను నోట్లో వేసుకునేలాగున్నాను'. అన్నాట్ట''.

ఈ కథ చెప్పి, ''నువ్వు నా దగ్గరకు స్వయంగా వచ్చి ఫిర్యాదు చేయవద్దు. రేపు కాలేజీలో కూడా నన్ను కలుసుకోవద్దు. దయతో ఫిర్యాదును కాగితం మీద రాసి రిజిస్టర్ పోస్ట్‌లో పంపించు. తప్పకుండా వాడి మీద చర్య తీసుకుంటాను. ప్రస్తుతానికి తక్షణం వెళ్ళిపో'' అన్నాడు ఆయన కళ్ళు మూసుకుంటూ.

గీతాంజలి ఒక్క విసురున బయటకు వచ్చింది.

తను బెల్లం ముక్క అన్నమాట...అయితే లోపం తనలో ఉందా? మగాడిలో ఉందా?

గీతాంజలి తన వేషం మార్చిందోలేదో గానీ మర్నాడే కరాటే స్కూల్లో చేరింది. ★

*(విపుల మాస పత్రిక -- నవంబర్ 1983)*